వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10

మంగళవారం, ఏప్రిల్ 02, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

అకౌంటెంట్‌ను సీఎండీ చేసిన ఘనత కేసీఆర్‌దే: భట్టి

ఢిల్లీ: మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో వాటర్ మేనేజ్‌మెంట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఎండిన పంటలను పరిశీలించిన తర్వాత సూర్యాపేటలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై భట్టి సోమవారం ఢిల్లీలో స్పందించారు. 'చలికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. మా పాలనలో ఇంకా వర్షాకాలం రానే రాలేదు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ అని డబ్బా కొట్టారు అది కూడా కూలిపోయింది. నీళ్లు ఉంటే ఇప్పటికే అది మొత్తం కూలిపోయేది. కేసీఆర్ హయాంలో అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుపై ప్రస్తుతం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. కేసీఆర్ పదేళ్లలో ఎస్ఎల్‌బీసీ ఒక్క కిలోమీటర్ కూడా తవ్వలేదు. కాళేశ్వరం కార్పొరేషన్ బకాయిలు చెల్లిస్తాం. డిఫాల్ట్ కాబోము. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోంది.

ప్రభాకర్‌రావు చుట్టూనే..!

భారాస అసమ్మతివర్గీయులు, ప్రతిపక్ష నేతలపై నిఘాకే 'స్పెషల్ ఆపరేషన్స్ టీం' ఏర్పాటు

ఎన్నికలప్పుడు ప్రతిపక్షాలకు చెందినవారి డబ్బు పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్టులో పోలీసుల వెల్లడి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) ఐజీగా, ఆ తర్వాత ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్‌రావు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అప్పటి ప్రతిపక్ష నేతలతోపాటు అధికార పార్టీలోని అసమ్మతివర్గీయులపై నిఘా పెట్టేందుకు ఆయన ప్రత్యేకంగా ఓ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు.. దీనికి 'స్పెషల్ ఆపరేషన్స్ టీం' అని పేరు పెట్టినట్లు రాధాకిషన్‌రావు విచారణలో వెల్లడైంది. సామాజికవర్గం ప్రాతిపదికన సస్పెండెడ్ డీఎస్పీ ప్రణీత్‌రావుకు ఏరికోరి దీని బాధ్యతలు అప్పగించినట్లు బహిర్గతమైంది. ప్రణీత్‌రావు ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలకు చెందిన డబ్బును పట్టుకున్నట్లు కూడా తేలింది. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా, ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్‌రావు విచారణలో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గత గురువారం అరెస్టు చేసిన పోలీసులు.. ఆయన వాంగ్మూలం నమోదు చేశారు. రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న ప్రకారం వివరాలిలా ఉన్నాయి.

ఎస్ఐబీ విధానాలకు విరుద్ధంగా ప్రత్యేక బృందం..

2014లో భారాస(అప్పటి తెరాస) తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజికవర్గ సమీకరణాల మేరకు 2016లో ప్రభాకర్‌రావును నిఘా విభాగానికి బదిలీ చేసింది. ఆ తర్వాత ఆయన తన సామాజికవర్గానికే చెందిన వారితోపాటు గతంలో తనతో కలిసి పనిచేసిన వారిలో కొందర్ని నిఘా విభాగంలోని వేర్వేరు ఉప విభాగాల్లో నియమించారు. వీరిలో నల్గొండ జిల్లా నుంచి ప్రణీత్‌రావు, రాచకొండ కమిషనరేట్ నుంచి భుజంగరావు, సైబరాబాద్ నుంచి వేణుగోపాల్‌రావు, హైదరాబాద్ కమిషనరేట్ నుంచి తిరుపతన్న తదితరులు ఉన్నారు. వీరందరితో 'స్పెషల్ ఆపరేషన్స్ టీం' ఏర్పాటు చేశారు. దీని నాయకత్వ బాధ్యతను ప్రణీత్‌రావుకు అప్పజెప్పారు. ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, వారి అనుచరులు, సొంత పార్టీలోని తిరుగుబాటుదారులపై నిఘా పెట్టడమే ఈ బృందం ఏర్పాటు ఉద్దేశం. ఎస్ఐబీ విధానాలకు ఇది పూర్తిగా విరుద్ధం.

రాధాకిషన్‌రావు సూచనతో ఎస్ఐబీలోకి గట్టుమల్లు

సామాజిక సమీకరణాలతోపాటు ప్రభాకర్‌రావు సూచనల ప్రకారం హైదరాబాద్ నగరంపై రాజకీయంగా, ఇతరత్రా పట్టు నిలుపుకొనేందుకు భారాస అధినాయకత్వం 2017లో తనను టాస్క్‌ఫోర్స్ డీసీపీగా నియమించిందని రాధాకిషన్‌రావు విచారణలో అంగీకరించారు. ఆ తర్వాత తన సూచన మేరకు గట్టుమల్లును పశ్చిమ మండలం టాస్క్‌ఫోర్స్ సీఐగా ప్రభుత్వం నియమించిందన్నారు. అక్కడ రెండేళ్లపాటు అంటే 2021 వరకూ పనిచేశాక.. తమ ఉమ్మడి లక్ష్యసాధన(భారాస పాలన కొనసాగేలా చూడటం)లో భాగంగా తన సూచన మేరకు గట్టుమల్లును ప్రభాకర్‌రావు ఎస్ఐబీలోకి తీసుకున్నారని రాధాకిషన్‌రావు వెల్లడించారు. ఆ తర్వాతి నుంచి రాష్ట్రంలో భారాస(అప్పటి తెరాస)ను బలోపేతం చేయడంతోపాటు అదే పార్టీ పాలన కొనసాగేలా చూసేందుకు ప్రభాకర్‌రావు, భుజంగరావు, వేణుగోపాల్‌రావు, ప్రణీత్‌రావులు తరచూ సమావేశమవుతుండేవారు. తమ రహస్య, అనధికారిక కార్యకలాపాలు బయటకు పొక్కకుండా వాట్సప్, సిగ్నల్, స్నాప్‌చాట్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారానే మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో భారాసను ఎలాగైనా మళ్లీ అధికారంలోకి తేవడంతోపాటు పార్టీపై అధినేతకు పూర్తి అజమాయిషీ ఉండేలా చూడటమే తమ లక్ష్యమని ప్రభాకర్‌రావు బృందం భావించిందని, దీనిలో భాగంగా ప్రతిపక్షాల నాయకులు, వారి అనుచరులు, కుటుంబ సభ్యులు, వ్యాపారులు, - మిగతా 2వ పేజీలో

రూ.71,300.. రికార్డు స్థాయికి 10 గ్రాముల బంగారం ధర

హైదరాబాద్: బంగారం ధర అనూహ్యంగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం సోమవారం రూ.71,300కు చేరింది. 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం ధర రూ.64 వేలకు పైగా ఉంది. శనివారం 24 క్యారెట్ల బంగారం ధర రూ.70,300 ఉండేది. పుత్తడి ధర ఇంకా ఎంతకు చేరుతుందో నిపుణులు సైతం అంచనా వేయలేకపోతున్నారు. ఈ ఏడాదిలో వడ్డీరేట్లు తగ్గిస్తామని అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రకటించడం, రూపాయితో పోలిస్తే డాలర్ మారకపు విలువ బాగా పెరగడంతో, ఇటీవల కాలంలో బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. గత వారం వ్యవధిలోనే అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాములు) ధర 2,165 డాలర్ల నుంచి 2,255 డాలర్లకు పెరగడం గమనార్హం. ఈ నెలలో వివాహాది శుభకార్యాల ముహూర్తాలు ఉండగా, పుత్తడి, వెండి ధరలు భారీగా పెరగడంతో కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు. అమ్మకాలు తగ్గాయని విక్రయదారులూ చెబుతున్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో అక్షయ తృతీయ రోజున బంగారం (24 క్యారెట్లు) 10 గ్రాముల ధర రూ.62,400 ఉంది. ఏడాది వ్యవధిలో సుమారు రూ.9 వేల వరకు పెరిగింది. కొన్నేళ్లుగా బంగారం ధరలు పెరుగుతున్నా, గత రెండు మూడు నెలల్లో మార్పు మరింతగా ఉన్నట్లు వర్తకులు చెబుతున్నారు. 2004 ఏప్రిల్ 22న 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.5,800గా ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ 1న

- మిగతా 2వ పేజీలో

కేసీఆర్‌లో మొదలైన భయం

అందుకే అబద్ధాలు చెబుతున్నారు

నీటిపారుదల రంగాన్ని నాశనం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్: గతంలో ఉన్న టీఆర్ఎస్.. బీఆర్ఎస్‌గా మారి ఇప్పుడు వీఆర్ఎస్ (స్వచ్ఛంద పదవీ విరమణ)కు వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదని, అందుకే కేసీఆర్ మానసిక ఒత్తిడితో పచ్చి అబ ద్ధాలు మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. సోమవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, మీడియా కమిటీ ఛైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. 'భారాస పాలనలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పెద్ద పెద్ద నేతలు జైలుకు పోతారు. ఈ లోక్‌సభ ఎన్నికల తరవాత భారాస పార్టీ మిగలదనే భయం కేసీఆర్‌లో మొదలైంది. 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆరోపించారు. అది నిజం కాదు. భారాస నుంచి 200 మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఆదివారం సూర్యాపేటలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటా అబద్ధమే. లోక్‌సభ ఎన్నికల తర్వాత కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు తప్ప భారాసలో ఎవరూ మిగలరు. సూర్యాపేటలో జనరేటర్ పెట్టుకొని సమావేశం పెట్టి, సాంకేతిక సమస్య ఏర్పడితే కరెంట్ పోయిందని కేసీఆర్ అబద్ధం చెప్పారు. జగన్‌తో

అదనపు టీఎంసీ పనులకు ఎలా సిఫార్సు చేశారు?

ఏ అధికారం కింద అలా వ్యవహరించారు?

'మేడిగడ్డ'పై మాజీ ఈఎన్సీకి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రశ్నల వర్షం

రికార్డులు పరిశీలించి తర్వాత చెప్తానన్న వెంకటేశ్వర్లు



హైదరాబాద్: 'కాళేశ్వరం ఎత్తిపోతల పథకం సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) అంచనాలో అదనపు టీఎంసీ పనికి ఆస్కారం లేదు. అదనపు టీఎంసీ సివిల్ పనులకు మాత్రం అంచనాలు తయారు చేశాం' అని ప్రాజెక్టు మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు చెప్పారు. ఏ అధికారం కింద అలా సిఫార్సు చేశారని విజిలెన్స్ అధికారులు ప్రశ్నించగా, ప్రస్తుతం ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వలేనని, రికార్డులు పరిశీలించి తర్వాత చెప్తానని పేర్కొన్నట్లు తెలిసింది. ఒకవైపు సవరించిన అంచనాను ప్రభుత్వానికి పంపి ఇంకోవైపు డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ ప్రారంభమైందని, గుత్తేదారుకు బ్యాంకు గ్యారంటీలు వెనక్కు ఇమ్మని ఎలా సిఫార్సు చేశారని ప్రశ్నించగా, ఎస్ఈ నివేదిక ఆధారంగా ఉన్నత స్థాయి కమిటీకి పంపానని చెప్పినట్లు తెలిసింది. పలు నిర్ణయాలకు కింది ఇంజినీర్ల నివేదికలే ఆధారమని పేర్కొన్నారని, అనేక అంశాలకు తర్వాత సమాధానం ఇస్తానని చెప్పినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగడంపై దర్యాప్తు చేపట్టిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఈ నిర్మాణంలో భాగస్వాములైన ఇంజినీర్లను విచారిస్తోంది. కీలకంగా వ్యవహరించిన మాజీ ఈఎన్సీ వెంకటేశ్వర్లును రెండు రోజుల క్రితం విచారిం చగా, మిగిలిన ఇంజినీర్లను కూడా త్వరలోనే విచారించనుంది. వెంకటేశ్వర్లుకు 30కి పైగా ప్రశ్నలు సంధించింది. ఒప్పందం ప్రకారం మేడిగడ్డ బ్యారేజీ ప్రారంభంతో పని పూర్తయినట్లు భావిస్తున్నారా అని విజిలెన్స్ అధికారులు ప్రశ్నించగా.. లేదని ఈఎన్సీ సమాధానమిచ్చారు. ప్రాణహిత-చేవెళ్ల పునరాకృతి ద్వారా కాళేశ్వరం ఎత్తిపోతల చేపట్టడానికి సంబంధించిన సమాచారం కూడా అధికారులు అడిగినట్లు తెలిసింది. ఈ నెల 8న ఆయనను మళ్లీ విచారణకు రావాలని పిలిచినట్లు తెలిసిం ది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం విజిలెన్స్ అధికా రుల ప్రశ్నలు, ఈఎన్సీ జవాబుల్లో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

విజిలెన్స్: మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పరిశీలించి తనిఖీ నోట్స్ ఏమైనా ఇచ్చారా?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: తనిఖీ చేశా. ఇందుకు సంబంధించిన వివరాలను మాత్రం తర్వాత ఇస్తా.

విజిలెన్స్: మీ విజ్ఞప్తి మేరకే సీడీవో చీఫ్ ఇంజినీర్ పియర్స్ డ్రాయింగ్స్ సవరించారు. ఆర్‌సీసీ ఎం25-40 ఎం.ఎస్.ఎ.కు బదులుగా ఎం25-20 ఎం.ఎస్.ఎ.గా - మిగతా 2వ పేజీలో

మోదీ అభివృద్ధి ఎజెండాతోనే ఓట్లు అడుగుతాం: కిషన్‌రెడ్డి

బీజేపీ ప్రత్యర్థులు మోదీ, కేంద్రమంత్రులపై ఒక్క అవినీతి ఆరోపణ చేయలేకపోయారు

తాత్కాలిక ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఉచితాలు ఇచ్చింది

కేసీఆర్, కేటీఆర్ తప్పిదాలతోనే తెలంగాణకు నష్టం

హైదరాబాద్: మోదీ ప్రభుత్వ అభివృద్ధి ఎజెండా ఆధారంగానే ప్రజలను ఓట్లు అడుగుతామని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గత పదేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని చెప్పారు. కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పూర్తి భిన్నంగా నీతివంతమైన, ప్రజాస్వామ్యబద్ధమైన పాలనను మోదీ అందించారన్నారు. బీజేపీ ప్రత్యర్థులు కూడా మోదీ, కేంద్ర మంత్రులపై ఒక్క అవినీతి ఆరోపణ చేయలేకపోయారంటే వాస్తవ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. సోమవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 2004%--%14 మధ్య కాంగ్రెస్ హయాంలో 'పాలసీ పెరాలసిస్' (పాలనాపర మైన వైఫల్యం) సాగిందని మండిపడ్డారు. ఆనాడు తాత్కాలిక ప్రయోజనాల కోసమే ప్రజలకు కాంగ్రెస్ ఉచితాలు ఇచ్చిందన్నారు. యూపీఏ (కాంగ్రెస్) పాలనలో అమలైన పథకాలు నినాదాలకే పరిమితమయ్యాయని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురాలేకపోయాయని విమర్శించారు. గత పదేళ్ల మోదీ సర్కార్ పాలనలో మన దేశమే చాలా దేశాలకు చేయూతనందిస్తుందని, అనేక విషయాల్లో చేదోడువాదోడుగా నిలుస్తోందన్నారు.

రూ.34 లక్షల కోట్ల సంక్షేమ పథకాలు అందాయి

ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టాక దేశంలో సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఓ ప్రభావవంతమైన ముందడుగు పడిందన్నారు. ఎన్నికల్లో గెలి చేందుకు ఉచితాలు ఇవ్వడం వంటి ఆలోచనల నుంచి బయటపడి, దీర్ఘకాలంలో సామాజికంగా లాభం చేకూర్చే కార్యక్రమాలను రూపొందించిందన్నారు. కులమతాలకు అతీతంగా రూ.34 లక్షల కోట్ల విలువ చేసే సంక్షేమ పథకాలను మోదీ ప్రభుత్వం అందించిందన్నారు.

కేంద్రం తీసుకొచ్చి న సంస్కరణల వల్ల దేశవ్యాప్తంగా సరాసరి 22 గంటల విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

అత్యంత తక్కువ సమయంలో బీఆర్ఎస్ అంతర్ధానం

అత్యంత తక్కువ సమయంలో అంతర్ధానం కాను న్న పార్టీ బీఆర్ఎస్ అని కిషన్‌రెడ్డి ఒక ప్రశ్నకు బదు లిచ్చారు. తాజాగా మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన పర్యటనపై స్పందించాల్సింది ఏమీ లేదని చెప్పా రు. రాష్ట్రంలో ఎన్‌టీపీసీ ప్లాంట్ శంకుస్థాపనకు వచ్చిన కేసీఆర్, ప్రారంభోత్సవానికి రాలేదన్నారు. రాష్ట్రాభివృద్ధికి వివిధ రూపాల్లో కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తే సీఎంగా కేసీఆర్ ఏ మాత్రం సహకారం అందించలేదని చెప్పారు. కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్య లపై ఆయన్ను చూసి మన మందరం జాలి పడాల్సి ఉందన్నారు. తాను సీఎం అయినట్టు కేటీఆర్ కలలు కన్నారని, చివరకు అవి విఫలం అయ్యా యని, కేసీఆర్, కేటీఆర్‌ల తప్పిదాల వల్లనే తెలంగాణకు తీరని నష్టం జరిగిందని వ్యాఖ్యానించారు.

ఈసారి ఆ తప్పులు చేయొద్దు!

అసెంబ్లీ ఎన్నికల వేళ జరిగిన పొరపాట్లు పునరావృతం కాకూడదు.. అప్పట్లో మొక్కుబడిగా పోలింగ్ బూత్ కమిటీల నిర్వహణ... ఈసారి పార్టీ ఆఫీసు నుంచే కాల్‌సెంటర్ ద్వారా పర్యవేక్షణ... ఒక్కో బూత్‌కు సంబంధించి సమన్వయ బాధ్యతలు



హైదరాబాద్: రాష్ట్రంలో గతేడాది చివర్లో జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా పార్టీపరంగా చోటు చేసుకున్న లోపాలు, లోటుపాట్లు ఇప్పుడు జరిగే లోక్‌సభ ఎన్నికల్లో పునరావృతం కాకుండా కమలదళం జాగ్రత్తలు తీసుకుంటోంది. లోక్‌సభ ఎన్ని కలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం అయ్యేందుకు పకడ్బందీగా కార్యాచరణ అమలుకు చర్యలు చేపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక నిర్వహించిన సమీక్షల్లో పార్టీనాయ కులు, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం అనేది ఓటమికి ప్రధాన కారణమని ముఖ్యనేతలు తేల్చారు. మరీ ముఖ్యంగా శాసనసభ ఎన్నికలకు ముందు హడావుడిగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసు కున్న పోలింగ్ బూత్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉందనే విషయం కూడా నాయకత్వం దృష్టికి వచ్చింది.

అప్పుడు జరిగిన తప్పులేవంటే..: అప్పట్లో మొక్కుబడిగా పోలింగ్ బూత్ కమిటీలు ఏర్పాటుకావడంతో వాటి నిర్వహణ సరిగా జరగలేదనేది స్పష్టమైంది. అసెంబ్లీ నియోజకవర్గం - 2వ పేజీలో

రైతు ఎజెండాతో జనంలోకి బీఆర్ఎస్

రైతు సంక్షేమం లక్ష్యంగా బీఆర్ఎస్ అమలు చేసిన పథకాల ప్రస్తావన

పంట పొలాల సందర్శనతో ఇప్పటికే ప్రజల్లోకి కేసీఆర్...

5న కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో పర్యటనకు ఏర్పాట్లు

13న చేవెళ్ల సభతో ప్రచారం షురూ

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వంపై భారత్ రాష్ట్ర సమితి దృష్టి సారించింది. 'రైతు ఎజెండా'తో బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతోంది. దీనిపై ముమ్మర కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, గతంలో తాము రైతు సంక్షేమం లక్ష్యంగా అమలు చేసిన పథకాలను గట్టిగా ప్రస్తావించాలని భావిస్తోంది. వచ్చే రెండు నెలల పాటు రైతాంగం వరి కోతలు, ధాన్యం అమ్మకాల్లో నిమగ్నం కానుండటంతో ప్రచారంలో ఇవే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయంటూ బీఆర్ఎస్ అధినేత ఇప్పటికే సమర శంఖం పూరించారు. ఆదివారం జనగామ, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో పర్యటించిన కేసీఆర్ ఈ నెల 5న కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు రూట్ మ్యాప్ - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మనక్షేత్రం
హైదరాబాద్
మంగళవారం, ఏప్రిల్ 02, 2024

అదనపు టీఎంసీ పనులకు ఎలా సిఫార్సు చేశారు?

(మొదటి పేజీ తరువాయి)

మార్చారు. ఈ మార్పును పియర్స్ పని ప్రారంభించక ముందే హైపవర్ కమిటీ ర్యాటిఫికేషన్ తీసుకోవాలని సీడీవో సూచించింది కదా?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: ప్రస్తుతం ఆ వివరాలు గుర్తులేవు. తర్వాత అందజేస్తా.

విజిలెన్స్: పనిలో సౌలభ్యం కోసం సీకెంట్ పైల్స్ పద్ధతి అను మతించాలని గుత్తేదారు కోరారు. ఈ ప్రతిపాదనను సీడీవో చీఫ్ ఇంజినీర్‌కు పంపే ముందు ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ ఏమైనా చేశారా?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: చేశాం. ఆర్థిక భారంపై కూడా విశ్లేషించాం. ఇందుకు సంబంధించిన వివరాలను మాత్రం తర్వాత సమర్పిస్తా.

విజిలెన్స్: నాటి సీఎం ప్రాజెక్టును పరిశీలించినపుడు ఆదేశించారని బ్యారేజీ ఎగువన, దిగువన సీసీ బ్లాకుల సైజులో మార్పు చేశారు. కొత్త సైజు సీసీ బ్లాకులకు సిఫార్సు చేసే ముందు దీన్ని బలపరిచేలా మోడల్ స్టడీస్/టెక్నికల్ స్టడీస్ చేశారా?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: ఇందుకోసం ఎలాంటి మోడల్ స్టడీస్ చేయలేదు.

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: ఆమోదించిన డ్రాయింగులకు అనేక సార్లు సవరణలు సిఫార్సు చేశారు. ఈ సిఫార్సులు చేసే ముందు కొన్నింటికి ఆర్థికంగా అధ్యయనం, కొన్నింటికి మోడల్ స్టడీస్ అవసరం. కానీ ఇలాంటివేమీ లేకుండా సిఫార్సు చేయడం వల్ల ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరగడానికి కారణమైంది కదా?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: ఆమోదించిన ప్రతి డ్రాయింగు సవరణకు మోడల్ స్టడీస్ చేయాల్సిన అవసరం లేదు.

విజిలెన్స్: 2020 ఫిబ్రవరి 20న మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ వ్యయాన్ని రూ.3,260 కోట్ల నుంచి రూ.4,613 కోట్లకు పెంచి సవరించిన అంచనాను ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వం 2021 సెప్టెంబరు 6న సవరించిన అంచనాకు ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర ప్రత్యుత్తరాల్లో డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ 2020 ఫిబ్రవరి 29న ప్రారంభమైందన్నారు. సవరించిన అంచనాకు సిఫార్సు చేసి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ ప్రారంభమైందని ఎలా చెప్పారు?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: కాళేశ్వరం ప్రాజెక్టు మొదటి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ రాసిన లేఖలో 2020 ఫిబ్రవరి 29 నుంచి డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ ప్రారంభమైందన్నారు. దాన్నే నేను రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీకి నివేదించా. 2019 సెప్టెంబరు 9న చాలా వరకు పని పూర్తయిందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పేర్కొన్న దానిపై ఎస్ఈ కౌంటర్ సంతకం చేసిన సర్టిఫికేట్‌పై నాకు అవగాహన లేదు. 2021 మార్చి 15న పని పూర్తయిందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పేర్కొన్న దానిపై ఎస్ఈ కౌంటర్ సంతకం చేసిన సర్టిఫికెట్ గురించి కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ ఇన్ చీఫ్ మా కార్యాలయానికి సమాచారం ఇవ్వలేదు. మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాకు కుంగిన తర్వాతనే ఈ సమాచారం తెలిసింది. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జారీ చేసింది పని పూర్తయినట్లుగా ఇచ్చిన సర్టిఫికేట్ కాదు. అనుభవానికి సంబంధించినది మాత్రమే.

విజిలెన్స్: పని పూర్తి కాకుండానే బ్యాంక్ గ్యారంటీ విడుదల చేయాలని ఎలా సిఫార్సు చేశారు?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: సూపరింటెండెంట్ ఇంజినీర్ సిఫార్సు మేరకే స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ ముందు ప్రతిపాదనలు పెట్టా.

విజిలెన్స్: త్రీడీ మోడల్ స్టడీస్ ప్రకారం బ్యారేజీలో నీటిని నిల్వ చేయడం ప్రారంభించే ముందు 88 మీటర్ల మట్టం వరకు ఏమీ అడ్డంకులు లేకుండా అంతా ఒక లెవల్‌లో ఉండేలా చూడాలి కదా?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: నీటిని నిల్వ చేయమని రాతపూర్వకంగా నేను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు.

విజిలెన్స్: విజిలెన్స్: బ్యారేజీ ప్రారంభించిన తర్వాత కాఫర్ డ్యామ్స్, డీవాటరింగ్, అదనపు లీడ్‌కు సంబంధించి ఒప్పందంలోని నిబంధనలకు సవరణలు ప్రతిపాదించారు. 2017 ఫిబ్రవరి 9న ముఖ్యమంత్రి సమీక్షలో ఇచ్చిన ఆదేశాల మేరకు చేస్తే.. 2018 ఏప్రిల్‌లో పంపిన రివైజ్డ్ ఎస్టిమేట్-1లో కాకుండా బ్యారేజీ ప్రారంభించిన తర్వాత రివైజ్డ్ ఎస్టిమేట్-2లో ఎందుకు పంపారు?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు: నాటి ముఖ్యమంత్రి సిఫార్సులను పరిగణనలోకి తీసుకొన్నది వాస్తవం.ఈ ఆదేశాలు మొదటి రివైజ్డ్ ఎస్టిమేట్‌కు ముందే ఇచ్చినా అప్పుడు కాకుండా రివైజ్డ్ ఎస్టిమేట్-2లో పంపడానికి కారణాలు తెలపడానికి సమయం కావాలి. అప్పటి సూపరింటెండింగ్ ఇంజినీర్‌తో చర్చించాలి.

రూ.71,300.. రికార్డు స్థాయికి 10 గ్రాముల బంగారం ధర

(మొదటి పేజీ తరువాయి)

(సోమవారం) రూ.71,300కు చేరింది. అంటే 20 ఏళ్లలో ధర 1,129.3% పెరిగింది. ఈనెల 26తో పెళ్లి ముహూర్తాలు ముగుస్తాయని పండితులు చెబుతున్నారు. వచ్చేవారం అమావాస్య తర్వాత ఒకటీ రెండు ముహూర్తాలతో పాటు శ్రీరామనవమి నుంచి మరికొన్ని శుభ ముహూర్తాలున్నాయి. ఈ కొద్ది రోజుల్లోనూ పెద్దసంఖ్యలో వివాహాలు జరగనున్నాయి. ఈ నెల 26 నుంచి మూఢం ప్రారంభం అవుతుంది. తదుపరి 3 నెలల పాటు వివాహాలకు అవకాశం ఉండదు.

కేసీఆర్‌లో మొదలైన భయం

(మొదటి పేజీ తరువాయి)

దోస్తీ కట్టి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారు.

నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారు...: కమీషన్ల కక్కుర్తి, అనాలోచిత విధానాలతో రాష్ట్రంలో నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిందే కేసీఆర్. ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలి. గత అక్టోబరులో భారాస పాలనలోనే మేడిగడ్డ రిజర్వాయర్ నుంచి నీటిని సముద్రంలోకి వదిలేశారు. ఇప్పుడు నీరు ఇవ్వడం లేదని కేసీఆర్ మాట్లాడటం సిగ్గుచేటు. ఈ పెద్దమనిషి గతంలో సీఎంగా ఉన్నప్పుడు కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని ఒప్పుకొన్నారు. మేం అధికారంలోకి వచ్చాక అప్పగించేది లేదని శాసనసభలో తీర్మానం చేశాం. 2023 జులై 2న అప్పటి సీఎం కేసీఆర్ సమీక్ష జరిపి గోదావరి, కృష్ణాలో నీళ్లు లేనందున పంటలకు సరఫరా తగ్గించి తాగునీటికే ఇవ్వాలని అధికారులకు చెప్పారు. ఇప్పుడు పంటలకు నీరివ్వడం లేదని విమర్శిస్తున్నారు. మిషన్ భగీరథ కోసం రూ.42 వేల కోట్ల అప్పులు తెచ్చి 99.9 శాతం ఇళ్లకు నల్లాలు బిగించి నీరిస్తున్నామని అప్పటి భారాస ప్రభుత్వం తెలిపింది. అది నిజమే అయితే ఇప్పుడు తాగునీటి ఎద్దడి ఎందుకు ఉంటుంది?

నాడు ఎన్టీపీసీకి సహకరించలేదు: రామగుండంలో తెలంగాణ కోసం ప్రత్యేకంగా 2,400 మెగావాట్ల ప్లాంటు నిర్మిస్తామని గత భారాస ప్రభుత్వాన్ని అడిగితే భూమి, నీరు ఇవ్వకుండా సతాయించిందని ఎన్టీపీసీ ఛైర్మన్ గురుదీప్ స్వయంగా పార్లమెంటరీ కమిటీకి చెప్పారు. కేసీఆర్ సహకరించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరూపాయి పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేకుండా ఎన్టీపీసీ 2,400 మెగావాట్ల ప్లాంటు నిర్మించి రాష్ట్రానికి కరెంటు ఇచ్చేది. దాన్ని వదిలేసి కాలంచెల్లిన పరిజ్ఞానంతో భద్రాద్రి ప్లాంటును కేసీఆర్ నిర్మించారు. యాదాద్రి ప్లాంటు నిర్మాణ వ్యయం 3, 4 రెట్లు పెరిగింది. దీనివల్ల అక్కడ ఉత్పత్తయ్యే కరెంటు భారం రాష్ట్ర ప్రజలపై పడనుంది. రాష్ట్రంలో ఈ యాసంగి వడ్లు కొనడానికి 7,149 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నాం. ఏ వ్యాపారి అయినా మద్దతుధరకన్నా ఒక్క రూపాయి తక్కువ ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటాం. పంటల బీమా పథకం అమల్లో లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేంద్రం గతంలో పార్లమెంట్‌లో చెప్పింది. ఇప్పుడు పంటలు పాడయ్యాయని పరిహారం ఇవ్వలేదనడానికి కేసీఆర్ సిగ్గుపడాలి. కేసీఆర్ గత పదేళ్లలో వరదలు, వడగళ్లతో పంటలు దెబ్బతింటే ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని రైతులు గమనించాలి" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు.

వంద రోజుల్లోనే 200 మంది రైతుల ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

భారాస అసమ్మతి వర్గీయులతోపాటు అదే పార్టీలో అనుమానాస్పద కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై నిఘా పెట్టిందని రాధాకిషన్‌రావు విచారణలో వెల్లడించారు.

రాజకీయ పలుకుబడితో రెండుసార్లు ఓఎస్డీగా..

రాధాకిషన్‌రావుకు సంబంధించిన కొన్ని కీలకాంశాలను పోలీసులు తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. 2020 ఆగస్టులో టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఆయన పదవీ విరమణ చేశారు. రాజకీయ పలుకుబడి, సామాజికవర్గ సమీకరణాలు ఉపయోగించి, అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి మూడేళ్లపాటు ఓఎస్డీగా నియమితులయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ అధినేతగా కొనసాగారు. 2023 ఆగస్టు నాటికి మూడేళ్లు పూర్తి కాగా.. మరో మూడేళ్లపాటు ఇదే హోదాలో పనిచేసేందుకు ఇంకోసారి అనుమతి తెచ్చుకున్నారు. హైదరాబాద్ కమిషనరేట్లో తమ పట్టు కొనసాగించాలంటే రాధాకిషన్‌రావు అవసరం ఉందని అప్పటి రాజకీయ పెద్దలతోపాటు ప్రభాకర్‌రావు కూడా భావించారు. ఆయన ఆదేశాలతోనే ఎన్నికల డబ్బు స్వాధీనం టాస్క్ ఫోర్స్‌లో పనిచేసినప్పుడు ప్రభాకర్‌రావు ఆదేశాలు, ప్రణీత్‌రావు ఇచ్చిన సమాచారం ఆధారంగా రాధాకిషన్‌రావు డబ్బు స్వాధీనం వంటి కేసులు పట్టుకున్నారు. వాస్తవానికి టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా ఇలాంటి పనులు చేయాల్సిన అవసరం లేదు. ప్రభాకర్‌రావు సూచనల మేరకు 2018 ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీకి సంబంధించిన సమాచారాన్ని రాధాకిషన్‌రా వుకు ప్రణీత్‌రావు చేరవేశారు. దీని ఆధారంగా రాధాకిషన్‌రావు ఆధ్వ ర్యంలోని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది హైదరాబాద్‌లోని రామ్‌గోపా ల్‌పేట ఠాణా పరిధిలో ప్యారడైజ్ హోటల్ వద్ద శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గంలో తెలుగుదేశం తరపున పోటీ చేసిన భవ్య సిమెంట్స్ సంస్థ అధినేత ఆనంద్‌ప్రసాద్‌కు చెందిన రూ.70 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. 2020లో దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో ప్రణీత్‌రావు బృందం సాంకేతిక నిఘా (టెక్నికల్ సర్వేలైన్స్) కార్యకలాపాలు నిర్వహించింది. ఈ బృం దం ఇచ్చిన సమాచారం ఆధారంగా రాధాకిషన్‌రావు ఆధ్వర్యం లోని టాస్క్ ఫోర్స్ పోలీసులు.. భాజపా అభ్యర్థి రఘునందన్‌రావు బంధువులకు సంబంధించి సిద్దిపేటలోని ఒక చిట్‌ఫండ్ కంపెనీకి చెందిన కోటి రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. 2022 మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కూడా ప్రభాక ర్‌రావు ఆదేశాల మేరకు ప్రణీత్‌రావు సాంకేతిక నిఘా నిర్వహిం చారు. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నాటి భాజపా అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అనుచరులైన గుంట సాయికుమార్‌రెడ్డి, కుండె మహేశ్, డి.సందీప్‌కుమార్, ఎం.మ హేందర్, ఎ.అనూ ష్‌రెడ్డి, వెన్నం భరత్‌ల నుంచి రూ.3.5 కోట్లు స్వాధీనం చేసు కుని.. గాంధీనగర్ పోలీసులకు అప్పగించారు.

'కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరే మొదటి వ్యక్తి రేవంత్ రెడ్డి'



నల్లగొండ: జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నానని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, జేబుదొంగలే ఆ పని చేస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. నల్లగొండ లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో పాల్గొని కేటీఆర్ మాట్లాడారు. 'సీఎం రేవంత్‌రెడ్డి పేగులు మెడలో వేసుకుని తిరుగుతా అంటున్నారు. బోటీ కొట్టేవాళ్లే ఆ పని చేస్తారు. ఏక్ నాథ్ షిండేలు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. నల్లగొండ, ఖమ్మంలో ఉన్నవారితోనే నీకు(సీఎం రేవంత్‌రెడ్డి) ప్రమాదం ఉంది. కేసీఆర్ పర్యటన వీడియోలు చూస్తుంటే నల్లగొండలో ఎలా ఓడిపోయామని అనిపించింది. ఎన్నికల ముందు నల్లగొండ జిల్లాలో జరిగిన సభలకు హాజరైతే జనాలు బ్రహ్మాండగా వచ్చారు. నల్లగొండ జిల్లాలో ఏడెనిమిది సీట్లు వస్తాయని అనుకున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు లోక్ సభ ఎన్నికల్లో జరగకుండా ఆత్మవిమర్శ చేసుకుందాం. భారతదేశంలోనే అత్యధికంగా లక్షా అరవై వేల ఉద్యోగాలు ఇచ్చి కూడా వారి మనసు గెలుచుకోలేదు. ముప్పై వేల ఉద్యోగాలు నేనే ఇచ్చానని రేవంత్ అంటున్నారు. నోటిఫికేషనే ఇవ్వకుండా ఉద్యోగాలు ఎలా ఇచ్చారో రేవంత్ చెప్పాలి. పోస్టల్ బ్యాలెట్లలో ఉద్యోగులు 70-80 శాతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. 73 శాతం జీతం పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. ఒకటిన జీతాలు ఇవ్వకపోయినందుకు బీఆర్ఎస్‌కు దూరం అయ్యారు. రైతులకు కేసీఆర్ చేసినంత మేలు దేశంలో ఎవరూ చేయలేదు. రైతుబంధు, 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్. రైతులు కూడా బీఆర్ఎస్‌కు దూరం అయ్యారు. జిల్లాలో ఫ్లోరోసిస్ బూతాన్ని పెంచిపోషించింది కాంగ్రెస్ పార్టీ. ఆ బూతాన్ని తరిమి కొట్టింది బీఆర్ఎస్. కాంగ్రెస్ నాయకులు జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజ్ తీసుకురాలేకపోయారు.బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చింది. బీఆర్ఎస్ ఓటమికి ప్రజల తప్పు కాదు నాయకులదే. పదేళ్ల నిజం ఎదుట వంద రోజుల అబద్ధం కనిపిస్తోంది. ముషంపల్లికి చెందిన రైతు మల్లయ్య మాట్లాడిన వీడియో చూస్తే బాధనిపించింది. గతంలో పది అసెంబ్లీ సీట్లు గెలిస్తే రెండు లోక్ సభ సీట్లు ఓడిపోయాం. నల్లగొండలో రెండు లోక్ స్థానాలను గెలవాలి. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ అన్నారు. రుణమాఫీ అయినవాళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి. మోసపోయినవాళ్లు బీఆర్ఎస్‌కు ఓటేయండి. 110 రోజులు అయినా రైతు బంధు రాలేదు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టమని మంత్రి కొమటిరెడ్డి అంటున్నారు. ఇంకో మంత్రి ఉత్తమ్ రైతుబంధు దుబారా అంటున్నారు. రైతు బంధు రూ. 15 వేలు కావాలన్నా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ రావాలన్నా, రుణమాఫీ కావాలన్నా బీఆర్ఎస్‌కు ఓటేయండి. రేవంత్ మోదీ కోసం పనిచేస్తుండా లేక రాహుల్ కోసమా అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్‌కు దేశంలో నలభై సీట్లు గెలిచే పరిస్థితి లేదని మమతా బెనర్జీ అంటున్నారు. కేసుల నుంచి బయటపడేందుకు పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరే మొదటి వ్యక్తి రేవంత్ రెడ్డినే. వరి పండించే విషయంలో నల్లగొండను దేశంలో నంబర్ వన్‌గా నిలిపాం. బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని రాహుల్, రేవంత్ అన్నారు.. మోదీ దొంగ అని రాహుల్ అంటున్నారు. రేవంత్ మాత్రం మోదీని పెద్దన్న అంటున్నారు' అని కేటీఆర్ మండిపడ్డారు.

'కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరే మొదటి వ్యక్తి రేవంత్ రెడ్డి'

నల్లగొండ: జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నానని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, జేబుదొంగలే ఆ పని చేస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. నల్లగొండ లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమా వేశంలో పాల్గొని కేటీఆర్ మాట్లాడారు. 'సీఎం రేవంత్‌రెడ్డి పేగులు మెడలో వేసుకుని తిరుగుతా అంటున్నారు. బోటీ కొట్టేవాళ్లే ఆ పని చేస్తారు. ఏక్ నాథ్ షిండేలు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. నల్లగొండ, ఖమ్మంలో ఉన్నవారితోనే నీకు(సీఎం రేవంత్‌రెడ్డి) ప్రమాదం ఉంది. కేసీఆర్ పర్యటన వీడియోలు చూస్తుంటే నల్లగొండలో ఎలా ఓడిపోయామని అనిపించింది. ఎన్నికల ముందు నల్లగొండ జిల్లాలో జరిగిన సభలకు హాజరైతే జనాలు బ్రహ్మాండగా వచ్చారు. నల్లగొండ జిల్లాలో ఏడెనిమిది సీట్లు వస్తాయని అనుకున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు లోక్ సభ ఎన్నికల్లో జరగకుండా ఆత్మవిమర్శ చేసుకుందాం. భారతదేశంలోనే అత్యధికంగా లక్షా అరవై వేల ఉద్యోగాలు ఇచ్చి కూడా వారి మనసు గెలుచుకోలేదు. ముప్పై వేల ఉద్యోగాలు నేనే ఇచ్చానని రేవంత్ అంటున్నారు. నోటిఫికేషనే ఇవ్వకుండా ఉద్యోగాలు ఎలా ఇచ్చారో రేవంత్ చెప్పాలి. పోస్టల్ బ్యాలెట్లలో ఉద్యోగులు 70-80 శాతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. 73 శాతం జీతం పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. ఒకటిన జీతాలు ఇవ్వకపోయినందుకు బీఆర్ఎస్‌కు దూరం అయ్యారు. రైతులకు కేసీఆర్ చేసినంత మేలు దేశంలో ఎవరూ చేయలేదు. రైతుబంధు, 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్. రైతులు కూడా బీఆర్ఎస్‌కు దూరం అయ్యారు. జిల్లాలో ఫ్లోరోసిస్ బూతాన్ని పెంచిపోషించింది కాంగ్రెస్ పార్టీ. ఆ బూతాన్ని తరిమికొట్టింది బీఆర్ఎస్. కాంగ్రెస్ నాయకులు జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజ్ తీసుకురాలేకపోయారు. బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చింది. బీఆర్ఎస్ ఓటమికి ప్రజల తప్పు కాదు నాయకులదే. పదేళ్ల నిజం ఎదుట వంద రోజుల అబద్ధం కనిపిస్తోంది. ముషంపల్లికి చెందిన రైతు మల్లయ్య మాట్లాడిన వీడియో చూస్తే బాధనిపించింది. గతంలో పది అసెంబ్లీ సీట్లు గెలిస్తే రెండు లోక్ సభ సీట్లు ఓడిపోయాం. నల్లగొండలో రెండు లోక్ స్థానాలను గెలవాలి. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ అన్నారు. రుణమాఫీ అయినవాళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి. మోసపోయినవాళ్లు బీఆర్ఎస్‌కు ఓటేయండి. 110 రోజులు అయినా రైతుబంధు రాలేదు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టమని మంత్రి కొమటిరెడ్డి అంటున్నారు. ఇంకో మంత్రి ఉత్తమ్ రైతుబంధు దుబారా అంటున్నారు. రైతు బంధు రూ. 15 వేలు కావాలన్నా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ రావాలన్నా, రుణమాఫీ కావాలన్నా బీఆర్ఎస్‌కు ఓటేయండి. రేవంత్ మోదీ కోసం పనిచేస్తుండా లేక రాహుల్ కోసమా అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్‌కు దేశంలో నలభై సీట్లు గెలిచే పరిస్థితి లేదని మమతా బెనర్జీ అంటున్నారు. కేసుల నుంచి బయటపడేందుకు పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరే మొదటి వ్యక్తి రేవంత్ రెడ్డినే. వరి పండించే విషయంలో నల్లగొండను దేశంలో నంబర్ వన్‌గా నిలిపాం. బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని రాహుల్, రేవంత్ అన్నారు.. మోదీ దొంగ అని రాహుల్ అంటున్నారు. రేవంత్ మాత్రం మోదీని పెద్దన్న అంటున్నారు' అని కేటీఆర్ మండిపడ్డారు.

ఈసారి ఆ తప్పులు చేయొద్దు!

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంగా.. అందులోని ఒక్కో పోలింగ్ బూత్‌లో పార్టీ అభ్యర్థికి అనుకూలంగా వివిధ వర్గాల మద్దతును కూడగట్టే దిశగా బూత్ కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేయలేదని వెల్లడైంది. పోలింగ్ సందర్భంగా కూడా ఈ కమిటీల పని విధానం సరిగ్గా లేదని, సభ్యులు అంకితభావంతో బాధ్యతలు నిర్వహించలేదని తేలింది. వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తిగా బూత్ కమిటీలను ఏర్పాటు చేయకపోయినా పేపర్‌పై వేసినట్టు చూపడం, గతంలో ఎప్పుడో వేసిన కమిటీలే ఎన్నికల నాటికి పనిచేస్తున్నట్టు చూపడం, ఆయా కమిటీల సభ్యులు తమకు బాధ్యతలు అప్పగించిన చోట్ల పనిచేయకపోవడం వంటి లోపాలు బయటపడ్డాయి. వీటితో పాటు బూత్ కమిటీల స్థాయిల్లో మెరుగైన సమన్వయానికి ఉపయోగపడే వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేయకపోవడం, ఇంటింటికి వెళ్లి 'ఓటర్ మాస్ కాంటాక్ట్ ప్రోగ్రామ్'వంటివి చేపట్టకపోవడం వంటివి ప్రధాన లోపాలుగా నాయకత్వం గుర్తించింది.

ఈసారి కాల్‌సెంటర్ ద్వారా బూత్‌ల పర్యవేక్షణ

తాజాగా జరిగే లోక్‌సభ ఎన్నికల్లో...గతంలో చేసిన తప్పులు మళ్లీ చోటుచేసుకోకుండా మెరుగైన సమన్వయ, పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఈ ఎన్నికలకు రాష్ట్రంలో పార్టీ పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యేందుకు పకడ్బందీగా కార్యాచరణ అమలుకు కసరత్తు ప్రారంభించింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్ ద్వారా పోలింగ్ బూత్ కమిటీల కార్యకలాపాల పర్యవేక్షణకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర పార్టీ నుంచి ఒక్కోబూత్‌కు ఒక్కొక్కరికి సమన్వయ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. గ్రామ స్థాయిల్లోనే సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి ఒక్కో రాష్ట్రనాయకుడికి పోలింగ్‌బూత్ సమన్వయ బాధ్యతలు అప్పగించనున్నట్టు పార్టీవర్గాల సమాచారం. బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్ ద్వారా 17 ఎంపీ సీట్ల పరిధిలో బూత్ కమిటీల నియామకం పూర్తిస్తాయిలో జరిగిందా లేదా ? వాటిలో ఎంత మంది సభ్యులున్నారు.. వారికి అప్పగించిన బాధ్యతలు సక్రంగా నిర్వహిస్తున్నారా లేదా అన్న దానిపై ఎప్పటికప్పుడు పార్టీ నాయకత్వం సమీక్షించనుంది.

రైతు ఎజెండాతో జనంలోకి బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

తయారవుతోంది. కాళేశ్వరం జలాలు, విద్యుత్ కోతలు, ఎండుతున్న పంటలు, ధాన్యం కొనుగోలుపై బోనస్ వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా కేసీఆర్ పర్యటన ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

కాంగ్రెస్ హామీలపై కూడా: రైతు ఎజెండాతో పాటు ఆసరా పింఛన్లు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, మహిళకు రూ.2,500 వంటి హామీలపై కాంగ్రెస్ తీరును క్షేత్ర స్థాయిలో ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ దిశా నిర్దేశం చేస్తోంది. అదే సమయంలో రామమందిరం అంశాన్ని బీజేపీ సానుకూలంగా మలుచుకుంటుందనే అంచనాతో తామూ రాముని భక్తులమేనని ప్రతిచోటా చెప్తున్న బీఆర్ఎస్ నేతలు.. రామమందిరం పేరిట బీజేపీ ఓట్ల రాజకీయం చేస్తోందంటూ ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని నిర్ణయించింది.

ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాలు

లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. ఎన్నికల ప్రచార సభల షెడ్యూలును ఖరారు చేసే పనిలో ఉన్నారు. ఈలోగా లోక్‌సభ నియోజకవర్గాల, వాటి పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసేందుకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా పార్టీ అభ్యర్థి, ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాల బాధ్యతలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుతో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావుకు అప్పగించారు. ఇప్పటికే సికింద్రాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గాల పార్టీ సమావేశాలకు కేసీఆర్ హాజరయ్యారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి ఏకపక్ష విజయాన్ని అందించిన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో క్షేత్ర స్థాయి ప్రచారానికి కేటీఆర్ శ్రీకారం చుట్టారు. ఇంకోవైపు హరీశ్‌రావు మెదక్, వరంగల్, జహీరాబాద్ లోక్‌సభ స్థానాల సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో జరిగే పార్టీ భేటీలకు హాజరవుతున్నారు. ఉగాది పండుగ లోగా లోక్‌సభ, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు పూర్తి చేయడం లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశారు. ఉగాది, రంజాన్ పండుగల తర్వాత బహిరంగ సభల ద్వారా కేసీఆర్ ప్రచార పర్వంలోకి అడుగు పెడతారు. ఈ నెల 13న చేవెళ్లలో జరిగే బహిరంగ